ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 198 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | గురువారం 24- 10 - 2024 | వెల - 2

Digital Edition

## సియోల్‌లో తెలంగాణ మంత్రుల టీమ్ పర్యటన..



3లో

## ఏపీ క్యాబినేట్ భేటీ

### చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ

### గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లో ఖాతాల్లో నగదు జమ

### శారదా పీఠానికి ఇచ్చిన 15 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం

-మిగతా2లో

అమరావతి అక్టోబర్ 23 రిపబ్లిక్ న్యూస్)

దీపావళి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే విశాఖలో శారదాపీఠానికి భూకేటాయింపును రద్దు చేసింది. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. కేబినెట్ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ అమలులో భాగంగా నగదు చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తే



## నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంకగాంధీ..

### తొలిసారి ఎన్నికల బరిలోకి ప్రియాంకగాంధీ

### నామినేషన్ దాఖలుకు ముందు సోదరుడు రాహుల్‌తో కలిసి రోడ్‌షో

### ప్రియాంక ప్రత్యర్థులుగా నవ్య హరిదాస్, సత్యన్ మొకెరి




వయనాడ్ అక్టోబర్ 23 రిపబ్లిక్ న్యూస్)

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల రణరంగంలోకి దూకారు. కేరళలోని వయనాడ్ కు జరగనున్న ఉప ఎన్నికల బరిలోకి దిగిన ఆమె మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి విజయం సాధించిన రాహుల్‌గాంధీ వయనాడ్ స్థానానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

-మిగతా2లో

## పులివెందుల వద్ద లోయలో పడిన ఆర్టీసీ బస్సు..

పులివెందుల రిపబ్లిక్ న్యూస్)


### 25 మందికి గాయాలు

### కదిరి నుంచి పులివెందులకు వెళుతుండగా ఘటన

### పులివెందుల ఆసుపత్రికి గాయపడిన ప్రయాణికుల తరలింపు

### క్షతగాత్రులను పరామర్శించిన టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

2లో



## 25 నుంచి నారా లోకేశ్ అమెరికా పర్యటన...

### పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అగ్రరాజ్యానికి నారా లోకేశ్


### 25వ తేదీ నుంచి 1వ తేదీ వరకు అమెరికాలో పర్యటన

### కీలకమైన ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్న లోకేశ్

2లో



## రీసర్వే కష్టాలు



### తప్పులతడకగా భూముల వివరాలు

### సరిచేయకుండానే పాస్‌పుస్తకాలు

### ప్రస్తుతం ఆగిపోయిన సైట్

### పొలాలకు రాని 1-బీ, ఇతర ధ్రువీకరణ పత్రాలు

### రుణాలు పొందలేక ఇక్కట్లు

### ఆగిన పొలాల రిజిస్ట్రేషన్లు

### గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో అల్లాడుతున్న రైతులు

-మిగతా2లో

గత వైసీపీ ప్రభుత్వం భూముల సమస్య పరిష్కారం పేరుతో చేపట్టిన రీసర్వే గ్రామాల్లో సరికొత్త వివాదాలను సృష్టించింది. రెండు విడతలుగా చేపట్టిన ఈ కార్యక్రమం తప్పులతడకగా ఉండటంతో రైతులకు అనేక తలనొప్పులు వస్తున్నాయి. కొందరికి ఇప్పటి వరకూ అనుభవంలో ఉన్న విస్తీర్ణం తగ్గగా, మరికొందరికి ఎక్కువ నమోదు చేశారు. కొన్ని సర్వే నంబర్‌లలో ఉన్న విస్తీర్ణం కంటే రెండు, మూడు రెట్లు అధికంగా చూపి పాసుపుస్తకాలు ఇచ్చారు. దీంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వీటిని సరిచేయాలని రెవెన్యూ అధికారుల చుట్టూ భూ యజమానులు ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం కరువైంది. మరోవైపు భూముల రీసర్వే చేసిన గ్రామాలకు సంబంధించిన వెబ్‌సైట్ నిలిచిపోయింది. 1బీ అడంగల్, ఇతర ధ్రువీకరణపత్రాలు రైతులు తీసుకునే వీలులేకుండా పోయింది. దీంతో బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందలేకపోతున్నారు. మరోవైపు భూముల క్రయవిక్రయాలు కూడా నిలిచిపోయాయి. ఫలితంగా అవసరాలు, పిల్లల చదువులు, వివాహాలకు చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు చింతిస్తున్నారు.

కొండపి, అక్టోబరు 23 రిపబ్లిక్ న్యూస్) : రైతులకు వరం రీసర్వే అని గత వైసీపీ ప్రభుత్వ ఊదరగొట్టింది. రూ.లక్షలు వెచ్చించి రెండు విడతలుగా కార్యక్రమం చేపట్టింది. అధికారులను ఉరుకులుపరుగులు పెట్టించడంతో వారు ఆగమేఘాలపై రీసర్వే చేశారు. అయితే సర్వే తప్పుల తడకగా ఉండటం, వాటిని సరిచేయకుండా పాసుపుస్తకాలు ఇవ్వడంతో హక్కుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రీసర్వేలో చిత్రవిచిత్రాలు చోటుచేసుకున్నాయి. అధికారులు రైతుల పొలాల గట్టు మధ్య ఉన్న దానినే కొలిచి హద్దులు నిర్ణయించి అనుభవంలో ఉన్న భూ యజమానులకు

## స్టేడియంలో సెలెక్షన్ కమిటీ మెంబర్ హల్చల్

### క్రీడా ప్రాంగణంలో పి ఈ టి ఉద్యోగిని ఆశలత బెదిరింపులు

### డబ్బులు తీసుకొని సెలెక్ట్ చేస్తున్నామంటూ కోచ్ లక్ష్మణ్ పై చిందులు

### బిత్తర పోయిన క్రీడాకారులు తల్లిదండ్రులు


నంద్యాల అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్)

2లో



## వెంకయ్యనాయుడి మనుమడి నిశ్చితార్థ వేడుకలో చంద్రబాబు

- గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఫంక్షన్ హాలులో నిశ్చితార్థం
- వెంకయ్య మనుమడు విష్ణు-సాయిసాత్విక నిశ్చితార్థ కార్యక్రమం
- చంద్రబాబును సాదరంగా ఆహ్వానించిన వెంకయ్యనాయుడు



గుంటూరు అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్)

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి మనుమడి నిశ్చితార్థ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్‌లోని శ్రీ ఫంక్షన్ హాలులో వెంకయ్యనాయుడు మనుమడు విష్ణు-సాయిసాత్విక నిశ్చితార్థ కార్యక్రమం జరిగింది.

-మిగతా2లో

# ఏ.కోడూరులో వెల్లువల భూ సమస్యల వినతులు

**బండి ఆత్మకూరు,అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని ఏ.కోడూరు గ్రామంలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన గ్రామసభకు భూ సమస్యల వినతులు వెల్లువలా వచ్చాయి.బుధవారం డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్ ఆధ్వర్యంలో స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ రి సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఇందులో భాగంగా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతుల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.ఈ క్రమంలో బాధిత రైతులు మాట్లాడుతూ రీ సర్వే చేసిన తర్వాత తమ విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నాయని ఏడాదికాలంగా కార్యాలయం చుట్టూ తిరిగిన పరిష్కారం చూపలేకపోయారని బాధిత రైతు వెంకటరమణ వాపోయారు.ఇప్పటికైనా తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే ఎల్పిఎం నంబర్లతో చాలా అవస్థలు పడుతున్నామని మరో రైతు వెంకటరెడ్డి డిప్యూటీ తహసిల్దార్ కు విన్నవించారు. ఇలాంటి ఎంతోమంది బాధిత రైతులు రెవెన్యూ అధికారుల ముందు తమ గోడు వెళ్ళబుచ్చారు.అనంతరం రెవెన్యూ అధికారులు బాధిత రైతుల నుంచి వినతులు స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేశారు.కాగా సుమారు 230 కి పైగా రకరకాల భూ సమస్యల కు సంబంధించి వినతులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.వీటిని పరిశీలించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్,గ్రామ సర్పంచ్



మన్నే జ్ఞానభరణం, టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి,వెంకటరెడ్డి, వై వి సుబ్బారెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

### నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశాలు జారీ

**నంద్యాల క్రైం, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద గల పోలీస్ కంట్రోల్ రూమ్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయబడిన సుమారు 250 సీసీ కెమెరాలు పనితీరును అడిగి తెలుసుకుని బృహస్పతి కెమెరాలను పరిశీలించారు. అనంతరం కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడుతూ పట్టణంలోని సీసీ కెమెరాలు పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండి మీ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలోని



ఈ సీసీ కెమెరాల వల్ల నేర నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని,సిబ్బంది 24 / 7 అందుబాటులో ఉంటూ ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్కడున్న




పోలీస్ వారిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఈ సిసి కెమెరాలు ముఖ్యమైన కూడళ్ళు ప్రధాన రహదారులలో మాత్రమే కాకుండా పట్టణంలోని అపార్ట్మెంట్ లకు, వ్యాపార సముదాయాలకు, పట్టణ శివారు ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ఎక్కడున్నా సిబ్బందికి తెలియజేశారు.

# సియోల్‌లో తెలంగాణ మంత్రుల టీమ్ పర్యటన..

హైదరాబాద్‌లో మూసీ నదిని ప్రక్షాళన చేసే దిశగా రేవంత్ ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల తెలంగాణ మంత్రులు దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లారు. ఆ దేశ రాజధానీ నగరమైన సియోల్‌లో ప్రస్తుతం మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. అక్కడ ప్రవహిస్తున్న హాన్, చియోంగ్‌చియాన్ నదులను పరిశీలిస్తున్నారు. ఈ నదుల పునరుజ్జీవం కోసం చేపట్టిన ప్రాజెక్టుల వివరాలు, అనుసరించిన విధానాలను తెలుసుకుంటున్నారు. అదే పద్ధతిలో తెలంగాణలో కూడా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావిస్తున్నారు.

దక్షిణ కొరియాలోని ఉత్తరం వైపు ఉన్న తెబెక్ సన్‌మేక్ పర్వాతాల్లో హాన్ నది పుట్టింది. సియోల్ నగరంలో ఇది సుమారు 40 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది. ఆ తర్వాత పశ్చిమాన ఉన్న 'ఎల్లో సీ'లో కలుస్తుది. గతంలో హాన్ నది నీటిని సియోన్ ప్రజలు తాగునీరుగా వాడుతుండేవారు. వలసలు, పరిశ్రమలు పెరగడంతో హాన్‌తో పాటు ఆ నది కూడా కలుషితంగా మారింది. అయితే 2006 నుంచి 2011 మధ్య హన్ నది అభివృద్ధి జరిగింది. ఆ సమయంలో అక్కడ మేయర్‌గా పనిచేసిన ఓ-షే-హూన్ ఆధ్వర్యంలో హాన్ నది పునరుజ్జీవం పేరిట ఈ అభివృద్ధిని చేపట్టారు.

**ఎలా అభివృద్ధి చేశారంటే ?**

మురుగు నీరు నదిలోకి రాకుండా 4 మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వీటిలో శుద్ధి చేసిన సగం నీటిని నదిలోకి , మిగిలిన సగం నీటిని తాగడానికి, ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్నారు. నది పొడవున హైవే, చుట్టుపక్కల భారీ అపార్ట్‌మెంట్‌లను నిర్మించారు. అలాగే భారీ సంఖ్యలో కన్వెన్షన్ సెంటర్లు, కాన్ఫరెన్స్ హాళ్లు, భారీ రెస్టారెంట్లు, హోటళ్లు నిర్మించారు. నదికి ఇరువైపులా తేలియాడే రెస్టారెంట్‌లు, రూఫ్‌టాప్ గార్డెన్లు, కేఫటేరియాలు, 40కిపైగా షాపింగ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేశారు. నదిలో బోటింగ్, నదీతీరం వెంబడి సైక్లింగ్, వాకింగ్ ట్రాక్స్, పార్క్‌లను కూడా నిర్మించడంతో నిత్యం సందర్శకులు ఆ ప్రాంతాలకు వస్తూనే ఉంటారు. ఏటా సగటున 6.69 కోట్ల మంది పర్యాటకులు సియోల్‌కు వస్తున్నారు.

**మూసీ పక్కనే ఇళ్లు**

వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో మూసీ నది పుట్టింది. హైదరాబాద్‌లో ఈ నది దాదాపు 58 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది. గతంలో హైదరాబాద్ వాసులు మూసీ నది నీళ్లు తాగేవారన్న సంగతి తెలిసిందే. ఇక్కడ కూడా వలసలు, పరిశ్రమలు పెరగడంతో నది కలుషితమైంది. ఇప్పటికీ చాలా మంది మూసీ నది వెంట దుర్వాసన వస్తుంటోంది. ఇప్పటికీ చాలామంది పేదలు మూసీ నది పక్కనే నివసిస్తున్నారు. మూసీ నది హైదరాబాద్ దాటి కృష్ణా నదిలో కలిసి ఆ తర్వాత బంగాళఖాతంలోకి వెళ్తుంది.

**మూసీ ఎలా మారనుందంటే..** తొలిదశలో మూసీ నది ప్రవాహక ప్రాంతం అభివృద్ధి చేస్తారు. నదికి ఇరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మిస్తారు. రెండో దశలో నదికి ఇరువైపుల 50 మీటర్ల పరిధిలో బఫర్‌జోన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు. 55 కిలోమీటర్ల మేర రెండు వైపుల విశాలమైన రోడ్లు నిర్మిస్తారు. అలాగే పార్కులు, హోటళ్లు, పర్యాటక కేంద్రాలు, గేమింగ్ డోన్స్, సైకిల్ ట్రాక్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, సినిమా థియేటర్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తారు. అలాగే మూసీపై దాదాపు 50 పైగా వంతెనలు నిర్మిస్తారు. బోటింగ్ కూడా ఏర్పాటు చేస్తారు. బస్‌స్టాప్, మెట్రోకు అనుసంధానిస్తూ రోడ్లు నిర్మిస్తారు.

## తుమ్మలూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యాధికారి షేక్షావలి



**పాములపాడు అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** -కంటి వైద్యధికారి షేక్ షావలి పంచేన్ ద్రియానమ్ నయనం ప్రదానం అంటూ చిన్నప్పుడు మనము పాఠ్యపుస్తకాలలో చదువుకున్న మాదిరిగా, పౌష్టికాహారంతో దృష్టి లోపాలను నివారించోచ్చు అని సూచించారు. పాములపాడు మండలంలోని, తుమ్మలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బుధవారం 237మంది విద్యార్థులకు పరీక్షించగా 6 మందికి దృష్టి లోపం ఉన్నటు నిర్ధారించి, వీరికి ఉచితంగా అద్దాలు పంపిణి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు దృష్టి లోపాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి కంటి వైద్య అధికారి షేక్షావలి వివరించారు. దృష్టి లోపాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ, ప్రతిరోజు ఆకుకూరలు, క్యారెట్, పాలు,బాధం వంటి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బాలరాజు, ఆరోగ్య కార్యకర్త మరియు ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి సహకరించండి

### ఆర్డీటీ చైర్మన్ కి వినతిపత్రం అందజేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు.

**కర్నూలు, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్ ::** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) చైర్మన్ మోంచో ఫెర్రర్ ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసారు.. అనంతపురంలో ని ఆర్డీటీ కార్యాలయంలో ఫెర్రర్ ని కలిసిన ఎం.పి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి సహకరించాలని వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారి సహాయ సహకారాలకు అభ్యర్థించానని తెలిపారు.. ప్రధానంగా ట్రస్ట్ ద్వారా పల్లెల్లో ఆర్.ఓ ప్లాంట్ల ద్వారా తాగునీరు అందిచడంతో పాటు పాఠశాలలు, వైద్యశాలలు ఏర్పాటు చేయాలని కోరానన్నారు..ఇక దీని పై ట్రస్ట్ చైర్మన్ మోంచో ఫెర్రర్ సానుకూలంగా స్పందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎం.పి తెలిపారు..



# ప్రతి ఒక్కరూ చదువు నేర్చుకోవాలి

**పాణ్యం** యు ఎల్ ఎల్ ఏ ఎస్ (నిరంతర విద్య )కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని వెలుగు ఏపిఎం ప్రసాద్ అన్నారు బుధవారం మండల సమాఖ్య భవనంలో వివో ఏ లకు, అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో ఏ పి ఎం ప్రసాద్ మాట్లాడుతూ మన మండలం నకు 1000 మందిని టార్గెట్ ఇవ్వడం జరిగింది కావున ప్రతి గ్రామ సంఘంనుండి 30 మంది నిరక్షరాస్యు లను గుర్తించి 10మందికి ఒక స్వచ్ఛంద వాలంటీర్ ను రేపటి లోగా గుర్తించాలని తెలియజేసారు.. ఎం పి డి ఓ ఆఫీస్ పర్యవేక్షణాధికారి వరలక్ష్మి మాట్లాడుతూ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఎం ఈ ఓ కోటయ్య మాట్లాడుతూ గుర్తించిన వారికి ప్రతిరోజు వాలంటీర్ ద్వారా అక్షరాస్యత నేర్పించాలని ఈ విధంగా ఆరు నెలల తర్వాత వారికి ఒక పరీక్ష ఏర్పాటు చేసి వారి అర్హతను బట్టి సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ సుంకమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజే సారు. కార్యక్రమంలో వెలుగు సిసి లు పాల్గొన్నారు.



## టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం

### ట్రాయ్ కాగ్ సభ్యులు బత్తుల సంజీవరాయుడు

**నంద్యాల జిల్లా పాములపాడు అక్టోబర్ 23-.( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెలికం వినియోగదారుల అవగాహన సదస్సు పిఎస్ఎస్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటి అన్నారు.

మెరుగైన టెలికామ్ సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ , బిఎస్ఎన్ఎల్ , వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు , ఆదేశాలు , పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందని పేర్కొన్నారు. టెలికామ్ రంగంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ద్వారా 110 కోట్ల మంది వినియోగదారులు మనదేశంలో మెరుగైన సేవలు ట్రాయ్ ద్వారా పొందుతున్నారన్నారు. వివిధ టెలికామ్ సేవలు మరియు కేబుల్ టీవీ సేవలు నాణ్యతా ప్రమాణాలను సమర్ధవంతంగా రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ అనే స్వతంత్ర నియంత్రణ సంస్థను రూపకల్పన చేసి అమలులోకి తెచ్చిందని చెప్పారు. అంతేకాక ట్రాయ్ నిబంధనల ప్రకారము, టారిఫ్ సిస్టం , వ్యాపార ప్రకటనల నిశిద్ధం , సేవల నాణ్యత ప్రమాణాలు , మొబైల్ నంబర్ పోర్టబుల్టి , సౌకర్యం విలువతో కూడిన సేవలు, రక్షణ , వినియోగదారుల హక్కులు మరియు మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ఆవిర్భావ ఆశయం అన్నారు. ప్రస్తుత తారీఫ్ ఇతర కంపెనీల కంటే తక్కువగా బిఎస్ఎన్ఎల్ ఉండడమే కాక బిఎస్ఎన్ఎల్ లో కూడా 4 జీ సేవలు రావడం ద్వారా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎస్డీఓ భాస్కర్, జెటిఓ రామాంజనేయులు సిబ్బంది బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ , ఎన్జీవో వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**2) జియో నెట్ వర్క్ లేక వినియోగదారుల అవస్థలు**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రాలలో జియో కంపెనీ నెట్ వర్క్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. గత 6 నెలలగా నెట్ వర్క్ సమస్యతో ఇబ్బందులు పడుతూ ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయింది. గతంలో ఉన్న సెల్ టవర్ ను లీజు అగ్రిమెంట్ గడువు ముగిసిన నేపథ్యంలో సెల్ టవర్ ను తొలగించారు. మరోచోట రామచంద్ర నగర్ కాలనీలో ఉన్న ఎయిర్ టెల్ కు వేయడం వల్ల శ్రీ మఠం ఆవరణంలో కానీ పాత ఊరులో ఉన్న వినియోగదారులకు నెట్ వర్క్ అందక అవస్థలు పడుతున్నారు. కొందరు ఇతర కంపెనీలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ట్యాయ్ కాగ్ సభ్యులు తగిన చర్యలు చేపట్టాలని నెట్ వర్క్ సమస్యలు లేకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

## రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి




**పాణ్యం** మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకొని భూ రి సర్వే సమస్యలపై గ్రామసభలలో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల ను రెండు వారాలలో పరిష్కరిస్తామని డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని అనుపూరు గ్రామంలో భూ రి సర్వే సమస్యల గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభను ఉద్దేశించి డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ గతంలో జరిగిన భూ సర్వేలలో జరిగిన పొరపాట్లను రికార్డుల పరంగా తేడా ఉన్న ఇతర సమస్యలు ఉన్న వారికి సంబంధించిన ధ్రుపత్రాలను చూపిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారము వాటి పూర్వ దస్త్రాలను పరిశీలించి అధికారికంగా ధ్రువీకరణ చేసేందుకు పూర్తి అవకాశం ఉంటుందన్నారు. గ్రామంలో మొత్తం 27 దరఖాస్తులు వచ్చాయని, అందులో 18 భూ సమస్యలకు సంబంధించినవి, 9 ఇతర రెవెన్యూ సమస్యలకు సంబంధించిన అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాము, విఆర్వో వీరేష్, గ్రామ పెద్దలు వీరయ్య స్వామి, పెద్దయ్య ,రైతులు, పాల్గొన్నారు.

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి - జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ




**బండి ఆత్మకూరు,అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):-** రైతులు సాగు భూముల్లో భూసార పరీక్షలు చేయించి వాటి ఫలితాల ఆధారంగానే ఎరువులు వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆయన ఏడిఏ రాజశేఖర్,ఎంఏవో స్వాతిలతో కలిసి క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రైతులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రస్తుతం రైతులు కాంప్లెక్స్ ఎరువులు, క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతున్నారని వీటివల్ల పెట్టుబడి అధికం కావడంతోపాటు దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో రాదన్నారు.కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో మాత్రమే వాడలన్నారు. అలా కాకుండా భూసార పరీక్షల ఫలితాలు ఆధారంగా ఎరువుల వాడకం చేయడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు.అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు పంట పొలాల్లో నీరు నిలువ ఉండకుండా రైతులు నీటిని తొలగించి పొగాకు రైతులు 19-19-19లు,కేఎన్ఓ 3 రకాల్లో ఏదో ఒకటి చల్లుకోవాలనీ జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ప్రస్తుతం అన్ని వ్యవసాయ సలహా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,గ్రామ రైతులు రఘునాథ్ రెడ్డి,కృష్ణమూర్తి, ప్రసాద్ లతోపాటు మరింతమంది పాల్గొన్నారు.

## 17 మద్యం బాటిళ్లు స్వాధీనం - ఓ వ్యక్తి అరెస్టు

**రుద్రవరం,** రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మందలూరు గ్రామంలో 17 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై వరప్రసాద్ బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన కాకనూరు కిషోర్ రెడ్డి అనే వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో గ్రామానికి చేరుకుని, ముద్దాయి ఇంటి ముందర మద్యం బాటిళ్ళను విక్రయిస్తుండగా దాడి చేసి 17 హైదరాబాద్ బ్లూ రిజర్వు విస్కీ బాటిళ్ళను స్వాధీనం చేసుకుని ముద్దాయి కిషోర్ రెడ్డిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

# రీ సర్వేలో దిద్దుబాటు పనులను నవంబర్ 30 లోపల పూర్తి చేయండి.

**సియంఓ ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి.**

**ఫ్రీ హోల్డ్ భూముల ప్రక్రియపై జాగ్రత్తలు తీసుకోండి.**

**రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్ ::**
రీ సర్వేపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దిద్దుబాటు పనులను నవంబర్ 30 లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ.పద్మజ, ఆర్డీఓలు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎం. దాసు అన్ని మండలాల తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 211 గ్రామాలలో రీ సర్వే పూర్తయిందని... రీ సర్వేలో భూ సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకొని దిద్దుబాటు పనులను నవంబర్ 30 లోపల పూర్తి చేయాలని మండల తహసీల్దార్లు ను ఆదేశించారు. రోవర్ తో, భౌతికంగా కొలతలు వేసినా ఒకే విస్తీర్ణం వస్తుందన్న విషయాన్ని రైతులకు వివరించడంతో పాటు విస్తీర్ణంలో సాగు చేసి ఉంటే సంబంధిత పంటలపై కూడా రీసర్వే చేయించాలని తాసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలో ఏడు జాతీయ రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వీటికి సంబంధించి భూ సేకరణ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 544డి, 340సి, 440, 167కె రహదారులకు సంబంధించి రోడ్ల విస్తరణకు అదనపు భూములకు భూ సేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. 340సీకి సంబంధించిన 1.98 కిలోమీటర్ల పరిధిలో ని 650 మీటర్ల పొడవుగల రోడ్డుకు సంబంధించిన ప్రతిపాదనలు ఎన్ హెచ్ పిడికి పంపినట్లయితే సంబంధిత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. సిఎంఓ కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకొని పెండింగ్ లో వున్న 9 సమస్యలను పరిష్కరించలాన్నారు. సీఎంఓ ఫిర్యాదులు రీఓపెన్ అయితే సంబంధిత కారణాలను వివరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులలో రెవెన్యూ శాఖకు సంబంధించి 630 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని బియాండ్ ఏస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని మండల తాసిల్దారును ఆదేశించారు. ఎస్ఎల్ఏ సమయం ముగిసే సమయానికి పరిష్కరించడం వల్ల నాణ్యతగా ఉండడం లేదన్నారు. ఫిర్యాదుదారులకు అర్థమయ్యే రీతిలో తెలుగులో అర్థవంతంగా వ్రాసి ఎండార్స్ ఇవ్వాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి అంకితభావంతో ఒకరోజు కేటాయించుకొని సంబంధిత ఫిర్యాదులను క్లియర్ చేయాలన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయ నిమిత్తం వున్న దరఖాస్తులను వెంటనే కలెక్టరేట్ పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సంబంధిత సమస్యలకు సంబంధించి ఎన్టీఆర్ వైద్య సేవ కింద 25 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం సమకూరుస్తుందని ఇందుకు సంబంధించిన దరఖాస్తులను కూడా వెంటనే పంపాలన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలపై డిఆర్డిఏ తో చంద్రన్న బీమా వర్తించని అర్హత పొందిన దరఖాస్తులను మాత్రమే కలెక్టరేట్ కు పంపాలన్నారు. జిల్లాలో 14,280 ఎకరాలకు సంబంధించిన ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి స్వయం సంతకాల ప్రతులను అందజేయాలన్నారు. డీవియేషన్ చేసిన భూముల వివరాలను కేటగిరీల వారీగా పంపాలన్నారు. ప్రభుత్వానికి నివేదించిన 65,380 ఎకరాలో 14,214 ఎకరాలు డివియేషన్ చేసినట్లు పేర్కొన్నారని ఇందుకు సంబంధించి గ్రామ, మండల, సర్వే నంబర్ల వారీగా నివేదికలు ఇవ్వాలన్నారు. ఇందులో 1652 ఎకరాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు



తెలిపారు. జిల్లాలో నిబంధనలు పాటించకుండా ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగిందని ఇందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు కూడా సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 264 ఎకరాలు సర్వీస్ ఇనాం భూములకు కూడ డీవియేషన్ నివేదికలు ఇచ్చారని అందుకు గల కారణాలను వివరించాలన్నారు. ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి ఎండార్స్ ఇవ్వకుండా స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ రీ సర్వే పనులు పూర్తి చేయడంతో పాటు కోర్టు కేసులకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 25 కంటెంప్ట్ కేసులు, 14 లోకాయుక్త కేసులు ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలని జేసీ ఆదేశించారు. 261 సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా వచ్చేనెల 6వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. స్మశాన వాటికలకు సంబంధించి స్థలాలను గుర్తించి సంబంధిత నివేదికలను అందజేయాలని సూచించారు.








## మునిసిపల్ టౌన్ హాలును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్ ::**
నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలును జిల్లా కలెక్టర్ జి. రాజుకుమారి బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. పట్టణ నడి మధ్యన విశాలంగా ఉన్న మున్సిపల్ టౌన్ హాల్ ను ఎందుకు నిరుపయోగంగా ఉంచారని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. మునిసిపల్ టౌన్ హాల్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. టౌన్ హాల్ లో డయాస్, సీటింగ్ అరేంజ్మెంట్, లైట్లు, ఫ్యాన్లు, టాయిలెట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర మరమ్మతులు ఏమైనా ఉంటే వివరాలు ఇవ్వాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను సూచించారు. నంద్యాల ఆర్డీవో మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# భావి వైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయండి.







**వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలి.**

**నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, అక్టోబరు 23, రిపబ్లిక్ న్యూస్ ::** భావి వైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయాలని, వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నీట్ పరీక్షలో మెడిసిన్ సీటును సాధించిన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో చిన్నటేకూరులోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది నీట్ లో ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు..ఈ విద్యార్థులందర్నీ కలెక్టర్ శాలువాతో సత్కరించి, పెన్ను ను బహుమతిగా అందచేశారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశం అయ్యారు.. వారితో మాట్లాడుతూ భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవ చేయాలని సూచించారు..లాభాపేక్ష లేకుండా పేదలకు సేవలందించాలని సూచించారు.. వైద్య రంగంలో పరిశోధనల వైపు దృష్టి సారించి, మరెన్నో వైద్య పద్ధతులను కనిపెట్టాలని సూచించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో పాటు అధ్యాపకులను అభినందించారు.

కల్లూరు మండలం చిన్నటేకూరులోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ లో అడ్మిషన్స్, సౌకర్యాల గురించి డిసివో, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.. ఈ ఏడాది అకాడమీ నుండి 20 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ కు, 8 మంది విద్యార్థులు ఐఐటీకి, 25 మంది విద్యార్థులు నిట్ కు, 7 మంది విద్యార్థులు సియూసెట్, ఒకరు ఐఐఐటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని డిసిఒ కలెక్టర్ కు వివరించారు.

ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీదేవి, ఐఐటీ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ప్రత్యూష, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆళ్లగడ్డ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..



**ఆళ్లగడ్డ అక్టోబర్ 23 రిపబ్లిక్ న్యూస్** కర్నూలు స్పోర్ట్స్అథారిటీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి జిల్లా సైక్లింగ్ పోటీలలో ఆళ్లగడ్డ వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్.ఎం వీరరాఘవయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 17 విభాగంలో17 జరిగిన సైక్లింగ్ పోటీలలో ఎం.అనిత,%ఖ%.మాలిక్ కృష్ణాజిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. అలాగే గుంటూరు జిల్లాలో ఈనెల 26 తేదీ నుండి28 తేదీ వరకు జరిగే %ఖ%14 హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎనిమిదవ తరగతి విద్యార్థి కార్తీక్ నాయక్ ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు యు వి శేషారెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు.

## నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం..

**నా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై లీగల్ గా చర్యలు తీసుకోవడానికి వెనుకాడను..**

**సీనియర్ లెక్చరర్ వెంకట్ రామిరెడ్డి**



**నంద్యాల అక్టోబర్ 23( రిపబ్లిక్ న్యూస్):** స్థానిక సూరజ్ హోటల్లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

గత ఎన్నో సంవత్సరాలుగా నంద్యాలలోని పలు జూనియర్ కళాశాలలో అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ ఉన్నాను.

నాకు ఏ కాలేజీలో కూడా చెడ్డ పేరు వచ్చిన దాఖలాలు లేవు.ఒకవేళ చెడు ఆరోపణలు వచ్చి ఉంటే వెంటనే సదరు కాలేజి నుంచి తొలగించడం జరుగుతుంది.అలాంటి సంఘటనలు ఏ కోశాన నా చరిత్రలో జరగలేదు.నాపై కక్షగట్టి నా వ్యక్తిగత స్వేచ్ఛకు,ప్రతిష్టకు భంగం కలిగించాలన్న దురుద్దేశంతోనే ఈ ఆరోపణలు చేయడం దుర్మార్గం,దుశ్చర్య అని మండి పడ్డారు.

పాన్యంకు చెందిన సమాజ్ వాది పార్టీ నాయకుడు పెరుగు కృష్ణ యాదవ్ అనే వ్యక్తి చేసిన ఆరోపణలలో ఎలాంటి వాస్తవాలు లేవనిఈ సందర్భంగా తెలియజేస్తూ నిజ నిర్ధారణ చేయడానికి ఈ రోజు మీడియా ముందుకు రావడం జరిగిందని లెక్చరర్ వెంకటరామిరెడ్డి తెలిపారు.

సమాజ్ వాది పార్టీ నాయకుడు కృష్ణ యాదవ్ వెనక ఎవరున్నారో??నాపై కుట్రలు తనతో ఎవరు చేయిస్తున్నారో బయటికి రావాలని ఆయన కోరారు.

కృష్ణ యాదవ్ అనే వ్యక్తికి ఎందుకంత పర్సనల్ ఇంట్రెస్టో నాకు అర్థం కావడం లేదు అలాగే తనతో నాకు వ్యక్తిగతంగా గొడవలు లేవు.కానీ నాపై కృష్ణ యాదవ్ తో కళాశాల అడ్మిషన్ లు నిర్వహించే మే నెలలో విద్యార్థినుల పట్ల నేను అసభ్యంగా ప్రవర్తించానని ఆరోపణలు చేయడమెంటో వారి విజ్ఞతకే వదిలేస్తున్నాని అన్నారు.అతనే స్వయంగా వీడియో తీసుకుని నాపై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని లెక్చరర్ వెంకట్రామిరెడ్డి అన్నారు.నాపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఏ విద్యార్థిని తల్లిదండ్రులు కానీ నాపై కంప్లైంట్ ఇవ్వడం కానీ జరగలేదు. అలాంటి సమయంలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినాడని నాపై సదరు అనామక వ్యక్తి ఆరోపణలు చేయడం,అంతేకాకుండా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు కూడా నాపై ఫిర్యాదు చేస్తానని అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.కాబట్టి మీడియా మిత్రులారా నిజాల్ని నిర్భయంగా బయటికి తీసే మీరు వాస్తవాలను వెలికి తీసి,నాపై నిజంగా ఇటువంటి ఆరోపణలు వచ్చి ఉంటే మీరే నిగ్గు తేల్చాలని

ఈ సందర్భంగా వారు అన్నారు

## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు హోల్ సేల్ మార్కెటింగ్ కల్పించాలి.

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**



**కర్నూలు, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్ ::** జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు హోల్ సేల్ మార్కెటింగ్ కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డి ఆర్ డి ఎ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే అంశంపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హొళగుంద మండలం నెరణికి గ్రామానికి చెందిన తోటదళ బసవేశ్వర గ్రూపు ఎస్ హెచ్ జి మహిళలు తయారుచేసిన జ్యూట్ బ్యాగులను కలెక్టర్ కు చూపించారు.. కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో ఎస్ హెచ్ జి మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే అంశంపై చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు వ్యాపార అవకాశాలు పెరిగే విధంగా లోకల్ మార్కెట్ తో లింక్అప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. రేపటినుండి ఏపీఎంలు కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాల్లో మార్కెట్ ను స్టడీ చేసి ఆయా షాపులు, సూపర్ మార్కెట్ లకు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను టై అప్ చేయాలని కలెక్టర్ డి ఆర్ డి ఎ పి డి శ్రీధర్ రావును ఆదేశించారు.. పది రోజు లోపల ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్మిక శాఖ సహకారంతో అన్ని షాపులు, సూపర్ మార్కెట్ల యాజమాన్యాలతో ఉత్పత్తులను టై అప్ అంశంపై చర్చించేందుకు ఒక సమావేశం ఏర్పాటు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. అదే రోజున మహిళలు తయారుచేసిన ఉత్పత్తులతో ఒక ఎగ్జిబిషన్ ను ఇక్కడ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com